క్లుప్తంగా

తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి



ఆర్మూర్‌టౌన్: అసైన్డ్ భూముల కబ్జాకు సహకరిస్తున్న ఆర్మూర్ తహసీల్దార్‌ను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీనేతలతో కలిసి ఆయన శనివారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు. నాయకులు ద్యాగ ఉదయ్, పోల్కం వేణు, రాజేశ్వర్, కిరణ్, కలిగిట ప్రశాంత్, ఉదయ్‌గౌడ్ ఉన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



ఆర్మూర్‌టౌన్: తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కమిటీ వేయడాన్ని బీజేపీ స్వాగతిస్తుందన్నారు. నాయకులు పులి యుగేందర్, ప్రకాష్, కిరణ్‌కుమార్, ప్రశాంత్, రాజ్‌కుమార్ ఉన్నారు.

ఓపీఎస్‌ను అమలుపర్చాలి



ఆర్మూర్‌టౌన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని(ఓపీఎస్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ నాయకుడు కృష్ణారావు అన్నారు. పట్టణంలోని పలు పాఠశాల, కళాశాలలో శనివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న కృష్ణారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పెన్షన్‌తోనే ఆర్థిక, సామాజిక భద్రత ఉంటుందని స్పష్టం చేశారు. నాయకులు రమణ, ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



రెంజల్(బోధన్): రెంజల్ విండోలో పంట రుణాలు తీసుకున్న ప్రతీ రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. రెంజల్‌లో శనివారం చైర్మన్ మొయినోద్దీన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. విండో సీఈవో రాము విండో ఆదాయం ఖర్చు వివరాలను సభకు వివరించారు. అనంతరం రైతులు పలు తీర్మానాలు చేశారు. డైరెక్టర్లు నారాయణ, సాయిలు, చంద్రకళ, సావిత్రి తదితరులున్నారు.

మానసిక శారీరక ఉత్తేజానికి క్రీడలు అవసరం



వర్ని: నేటి సమాజంలో మానసిక, శారీరక ఉత్తేజానికి క్రీడలు ఎంతో అవసరం అని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం పీడీఎస్‌యూ స్వర్ణోత్సవాల సందర్భంగా మండలస్థాయి క్రీడాపోటీలను నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. గౌతమ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో ముందుండాలని సూచించారు. నాయకులు కార్తీక్, సాయినాథ్, నాని, శేఖర్, మహేష్, గోపాల్, రాకేష్ పాల్గొన్నారు.

మొరం ఉచితంగా తరలించుకోవచ్చు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి మిగులు జలాలను సద్వినియోగపరుచుటకు తవ్విన వరద కాలువ నుంచి మొరంను ఉచితంగా పంటపొలాలకు, నూతన గృహ నిర్మాణాల కోసం తరలించుకోవచ్చని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు పంట భూములకు తరలించుకోవాలంటే పట్టాపాస్ పుస్తకం జిరాక్స్ జత చేసి తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఈఈని సంప్రదించాన్నారు. ఎనూతన ఇంటి నిర్మాణం కోసం అయితే జీపీ నుంచి అనుమతి పొందిన పత్రాలను జత చేస్తు ప్రాజెక్ట్ ఈఈకి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శంకుస్థాపన సరే.. పనులు చేసేదెప్పుడు?

- మోర్తాడ్‌లో మినీ వంతెన, రోడ్డు మరమ్మతులకు నిధుల కేటాయింపు
- అక్టోబర్‌లో శంకుస్థాపన చేసినా.. ఇప్పటికీ ప్రారంభం కాని పనులు
- పట్టించుకోని అధికారులు



మోర్తాడ్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు గురైన రోడ్డు, కల్వర్టు



మినీ వంతెన కోసం అక్టోబర్‌లో వేసిన శిలాఫలకం

మోర్తాడ్: శంకుస్థాపనలకు ఇచ్చిన ప్రాధాన్యం, పనులను ప్రారంభించి పూర్తి చేయడంపై లేకపోవడంతో తాము ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. మోర్తాడ్‌లోని ఎలాలవాడ నుంచి ఎల్లమ్మ చెరువుతో పాటు గ్రామ దేవతల ఆలయాలకు వెళ్లే మార్గంలో మినీ వంతెన నిర్మాణం, రోడ్డు మరమ్మతులకు గత ప్రభుత్వం నిధులు కేటాయించి, శంకుస్థాపన చేసింది. కానీ ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రెండుసార్లు శంకుస్థాపన..

ముసలమ్మ చెరువు అలుగు పైనుంచి నీరు ప్రవహిస్తే కల్వర్టు, రోడ్డు కోతకు గురై రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుందని గతంలో రైతులు అప్పటి బీఆర్‌ఎస్ నేతలకు విన్నవించారు. దీంతో మొదట్లో రోడ్డు మరమ్మత్తులకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.45లక్షల నిధులను మంజూరు చేయించారు. అప్పటి మంత్రి ప్రశాంత్‌రెడ్డి 19 మార్చి, 2023లో పనులకు శంకుస్థాపన నిర్వహించారు. కానీ ఎందుకో పనులు ప్రారంభించలేదు. మళ్లీ స్థానిక నేతలు సమస్యను పాలకులకు విన్నవించడంతో రోడ్లు భవనాల శాఖ నుంచి రూ.1.50 కోట్ల నిధులను మంజూరు చేయగా.. 1అక్టోబర్, 2023లో మరోసారి శంకుస్థాపన నిర్వహించారు. కానీ పనులను ప్రారంభించడంలో నిర్లక్ష్యం వహించారు. ఈక్రమంలో ఎన్నికలు జరుగడం, నూతన ప్రభుత్వం రావడంతో కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదు. ఇప్పటికీ కూడా పనులు ప్రారంభం కాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

కోతకు గురైన రోడ్డు, కల్వర్టు..

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కల్వర్టు తెగిపోయి రోడ్డు కుంగిపోయింది. రాకపోకలు నిలచిపోయాయి. ఈ ప్రాంత రైతులు తలా ఇంత వేసుకుని తాత్కాలిక ఏర్పాట్లు చేసుకున్నా ప్రయోజనం లేదు. ఆర్‌అండ్‌బీ శాఖకు ప్రశాంత్‌రెడ్డి మంత్రిగా వ్యవహరించినా ఆయన హయాంలో పనులు ఆరంభం కాకపోవడం గమనార్హం. అప్పట్లో శంకుస్థాపన కార్యక్రమాలను జోరుగా నిర్వహించినా పనులపై నిర్లక్ష్యం వహించడంతోనే తమకు ఇబ్బందులు తప్పడం లేదనే పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి మినీ వంతెన, రోడ్డు మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి..



బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ముసలమ్మ చెరువు పనుల్లోను నిర్లక్ష్యం జరిగింది. అలాగే చెరువు ఆయకట్టు భూములకు వెళ్లే మార్గంలో మినీ వంతెన నిర్మించడానికి శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభించలేదు. అప్పట్లో జరిగిన నిర్లక్ష్యంపై విచారణ జరిపించాలి. ప్రజలకు వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పనులను చేపట్టాలి.

– జక్కం అశోక్, వీడీసీ అధ్యక్షుడు, మోర్తాడ్

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు పాటించాలి



నందిపేటలో వరిపంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నందిపేట్(ఆర్మూర్): వరిలో తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాలలో వరికి సోకిన తెగుళ్లను శనివారం ఏవో జ్యోత్స్న భవాని పరిశీలించారు. వరికి ఎక్కువగా ఆకు ముడత, ఎండుటాకుల తెగుళ్లు సోకిందని, నివారణ కోసం రైతులకు పలు సూచనలు అందించారు. వాడాల్సిన మందులను వివరించారు.

బాల్కొండ: మండల కేంద్రంలో వరి పంటలను ఏవో బద్దం లావణ్య శనివారం పరిశీలించారు. వరికి ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడి దోమ ఉధృతి ఎక్కువగా అయిందన్నారు. రైతులు సకాలంలో స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈవో రేష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ మండల కేంద్రంలో..

మోర్తాడ్: మండల కేంద్రంలోని వరి పంటలను ఏవో హరీష్ శనివారం పరిశీలించారు. వాతావరణంలో మార్పుల వల్ల వరికి సుడిదోమ సోకే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు తగిన మందులను పిచికారి చేసి పంటను రక్షించుకోవాలని తెలిపారు

రైతులకు అవగాహన

నవీపేట: మండలంలోని నాగేపూర్ రైతు వేదిక కార్యాలయంలో శనివారం వరికి ఆశించిన తెగుళ్ల, వ్యాధులపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. పంటలకు వచ్చిన రోగాలపై ఆందోళన చెందవద్దని, ఏఈవోల సూచనలు పాటించి వ్యాధులను దూరం చేయాలని ఏవో నవీన్‌కుమార్ రైతులకు సూచించారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, నాగేపూర్ సొసైటీ మాజీ చైర్మన్ కిషన్‌రావ్ పాల్గొన్నారు.

ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి



ఆర్మూర్‌లో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



నెహ్రూనగర్ గ్రామంలో..

ఆర్మూర్‌టౌన్/ఎడపల్లి/నందిపేట్: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సిబ్బంది సూచించారు. ఆర్మూర్‌లోని సైదాబాద్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు సీమంతలు నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ మాట్లాడుతూ.. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అలాగే ఎడపల్లి మండలం నెహ్రూనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. నందిపేటలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది హేమమాలి, శశికళ, సఫియాబేగం, సైమాఫిర్దోస్, మమత, పద్మ, నర్మద, కవిత, రసజ్ఞ, సౌమ్య, వైద్యశాఖ సిబ్బంది దేవన్న, పద్మావతి, షాహిస్తా ఫిర్దౌస్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ఆర్మూర్ పట్టణంలోలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న పద్మశాలీలు



కమ్మర్‌పల్లిలో..



నందిపేటలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం తెలంగాణ ఉద్యమ నేత, కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు, చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారన్నారు. చేనేత రంగం అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరవలేనిదని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘ ప్రతినిధులు, చేనేత సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ముప్కాల్‌లో..



రుద్రూర్‌లో..

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



నందిపేట్(ఆర్మూర్): గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్ హెచ్చరించారు. నందిపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామస్థాయి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. డీపీవో మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సానిటేషన్ పనులను చేపట్టాలని అన్నారు. ఉమ్మెడ గోదావరి బ్రిడ్జి వద్ద మూడు రోజుల పాటు గణేశ్ నిమజ్జన విధులు నిర్వహించిన కార్యదర్శులను అభినందించారు. డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో లక్ష్మిప్రసాద్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రుద్రూర్: మండలంలోని అంబం (ఆర్) శివారులో గల మోడల్ స్కూల్/ కళాశాలలో అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెన్నప్ప ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ తెలుగులో 2పోస్టులు, పీజీటీ జువాలజీ1, టీజీటీ ఇంగ్లీష్ 1, టీజీటీ మ్యాథ్స్ ఒక పోస్టు ఖాళీగా ఉందన్నారు. ఆసక్తి, అర్హతలు ఉన్నవారు దరఖాస్తుల ను ఈ నెల 23లోపు కళాశాలలో అందించాలన్నారు.

వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఎంఎస్‌ఎంఈ పాలసీలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు పట్టణంలోని సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట వారు ధర్నా నిర్వహించి సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి వినతిపత్రం అందించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పాలసీలో (ఎంఎస్‌ఎంఈ) ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించినప్పటికీ వికలాంగులను విస్మరించడం సరికాదన్నారు. వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రాములు, యేశాల గంగాధర్, ప్రతినిధులు షేక్ నజీర్, సాయిలు, పల్లికొండ చింటూ, దేవిదాస్, బీరుగొండ, షాదుల్లా, నేహాల్,సింగాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బ్యాగులు వాడద్దు



ఆర్మూర్‌టౌన్: ప్రజలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడొద్దని సానిటరి ఎస్సై గజానంద్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సానిటరి ఎస్సై మాట్లాడుతూ.. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేసి మానవహారం చేపట్టారు. ఇంజనీర్ పూర్ణమౌళి, హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

సంక్షిప్తం

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వెంకటేశ్వర్‌రావు



మాక్లూర్: నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా మాక్లూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయినేని వెంకటేశ్వర్‌రావు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం అధికారిక ఉత్తర్వులు అందినట్టు వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సబ్సిడీ పత్రాల పంపిణీ



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల కేంద్రంలో మహాలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.500 గ్యాస్ సిలిండర్ సబ్సిడీ మంజూరు పత్రాలను శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు భూమేష్‌రెడ్డి, గోపి, గంగాధర్, గోపిగౌడ్, సుంకరి నాగరాజు, ముకేశ్, రవీందర్‌రెడ్డి, గంగారెడ్డి ఉన్నారు.

జూడో పోటీల్లో ప్రతిభ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి జూడో క్రీడల్లో పాల్గొని, స్వర్ణ పతకాలు సాధించారు. ఈసందర్భంగా శనివారం విద్యార్థులు గణేష్, అర్మాన్‌లను పాఠశాల డైరెక్టర్ బండి రామాగౌడ్, మాధురి, ప్రిన్సిపాల్ రాజేశ్వర్, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలలో వైద్య శిబిరం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్‌గ్రీన్ అధ్యక్షుడు పొల్కం వేణు ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు సాదన్ ధన్‌పాల్, మృదుల ధనపాల్, లిఖితలు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. డీకే రాజేష్, గణేష్, సంతోష్, నజీర్ పాల్గొన్నారు

షేక్‌బాబు వర్ధంతి సభ



బోధన్: పట్టణంలో శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ నాయకుడు షేక్‌బాబు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా షేక్‌బాబు చిత్రపటానికి పార్టీనేతలు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. సుధాకర్, యేశాల గంగాధర్, రాజన్న, శంకర్‌గౌడ్, జనార్ధన్, సాయిలు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

లడ్డు దాతకు సన్మానం

బోధన్: సాలూరలోని సోమేశ్వర మందిరంలో సార్వజనిక్ గణేష్ మండలి వినాయకుడికి లడ్డు అందించిన దాత శ్రీనివాస్‌ను శనివారం మండలి సభ్యులు సన్మానించారు .21 ఏళ్లుగా గణపతి లడ్డును ఆయన అందిస్తున్నారని సభ్యులు తెలిపారు.

స్వర్గ రథం అందజేత



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ చెందిన నర్సింగ్‌దాస్‌శర్మ, దేవేందర్‌దాస్ శర్మల స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు శనివారం గ్రామానికి స్వర్గ రథం అందజేశారు. గ్రామస్తులు రాజలింగం, నాగారాజు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్, ప్రసాద్, జీపీ కార్యదర్శి రేణుకదేవి, కారొబార్ గణేష్ పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం



బాల్కొండ: ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం 1986–87 ఎస్సెస్సీ విద్యార్థుల ఆధ్వర్యంలో సమాజసేవా చేసిన వారికి శ్రీకారం విశిష్ట సేవా పురస్కారాలను అందజేశారు. హైకోర్టు జడ్జి లక్ష్మీనారాయణ, నాగాభూషణం, ఉమామహేశ్వర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు నునుగొండ అంజయ్యకు పురస్కారాలను అందించారు.

వానరానికి అంత్యక్రియలు

రుద్రూర్: పొతంగల్ మండలంలోని కొడిచర్ల గ్రామంలో శనివారం మృతిచెందిన వానరానికి సంప్రదాయబద్ధంగా గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. స్థానిక యువకులు, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నాటక ప్రదర్శన



బాల్కొండ: మండల కేంద్రంలో శనివారం అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చేత రాయబడిన సంఘం శరణం గచ్ఛామి అనే నాటికను కళాకారులతో నిర్వహించారు. సుచరిత, లింగన్న, వెంకటేశ్ గౌడ్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా అనిల్

బోధన్‌రూరల్: మండలంలోని ఏరాజ్‌పల్లి దుర్గామాత సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా సూర అనిల్ ఎన్నికయ్యారు. అనంతరం గ్రామపెద్దలు, గ్రామస్తులు ఆయనను సన్మానించారు.

కళాశాలలో స్వచ్ఛత పక్షోత్సవాలు



మోర్తాడ్: మోర్తాడ్ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలను నిర్వహించారు. ఎంపీడీవో తిరుమల తదితరులు పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ భూపతి, వీడీసీ చైర్మన్ జక్కం అశోక్, కార్యదర్శి కడపటి రాజేశ్వర్, అశోక్ ఉన్నారు.

సమాఖ్య భవనానికి నిధులు ఇవ్వాలి



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ గ్రామ మహిళా సమాఖ్య భవనంకు నిధులు మంజూరు చేయించాలని మాజీ ఎంపీపీ, కోనసముందర్ మాజీ సర్పంచ్ గుడిసె అంజమ్మ శనివారం మోర్తాడ్‌లో కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. భవనం పునరుద్ధరణతో పాటు, భవనంపై అదనపు హాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. సమాఖ్య ప్రతినిధులు ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

- స్క్రీన్-1 – మన్యం ధీరుడు (తెలుగు) - 01.25, చిక్లెట్స్ (తెలుగు) - 4.10, ఫైలం పిల్లగా (తెలుగు) - 6.50 హైడ్ ఎన్ సైక్ (తెలుగు) - 9.40
- స్క్రీన్-3 – మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
- స్క్రీన్-4 – సరిపోదా శనివారం- 11.30, 3.05, 6.40, 10.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 35: చిన్నకథ కాదు (తెలుగు)-4.30, మత్తు వదలరా(తెలుగు)- 7.20 10.25
- స్క్రీన్-2 సరిపోదా శనివారం (తెలుగు) - 1.30 7.25
- స్క్రీన్-3 ట్రాన్స్‌ఫార్మర్స్ (ఇంగ్లీష్ 3డీ) - 11.00, 4.40, 10.35, ప్రేమనగర్ (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఫైలం పిలగా(తెలుగు)-1.15, మత్తు వదలరా-2 (తెలుగు) - 4.00, 7.00, 10.00
- స్క్రీన్-2 ట్రాన్స్‌ఫార్మర్స్ వన్(3డీ ఇంగ్లీష్) - 11.00, 4.35, యుద్ర (హిందీ) - 1.30, 7.05, స్త్రీ - 2 (హిందీ) - 10.10
- స్క్రీన్-3 35 : మత్తువదలరా-2 -1.15, సరిపోదా శనివారం - 4.15 10.30, తుంబడ్ (హిందీ) - 7.50
- స్క్రీన్ -4 చిక్లెట్స్ (తెలుగు)-9.55, తుంబడ్(హిందీ) - 12.35, యుద్ర(హిందీ)-3.15, ప్రేమాభిషేకం-6.20, ప్రేమనగర్(తెలుగు)-10.10

- లలితామహల్ సరిపోదా శనివారం (తెలుగు)
- దేవి మత్తు వదలరా-2 (తెలుగు)
- నటరాజ్ యుద్ర (హిందీ)
- విజయ్ ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	75,900	వెండి (కిలో)	91,000
22 క్యారెట్స్	69,097		

– నిజామాబాద్ బిజినెస్